ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం, జూన్ 6, 2026

## హైదరాబాద్‌లో వర్షం.. పలు జిల్లాలకు భారీ వర్షసూచన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:**

మండుటెండలు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న భాగ్యనగరవాసుల్ని వర్షం పలుకరించింది. మధ్యాహ్నం వరకూ మాడు పగిలే ఎండ కాయగా.. ఆ తర్వాతి నుంచి నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది.

అంబర్ పేట, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, బోరబండ, యూసుఫ్ గూడ, ఎస్ఆర్ నగర్, సనత్ నగర్ సహా మరికొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు పడుతుండగా.. హైదర్ గూడ, ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు.. మెదక్, సిద్ధిపేట, నాగర్ కర్నూల్, నల్గొండ, యాదాద్రి - భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు.





నన్ను మభ్యపెట్టడం అంత ఈజీ కాదు.. సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు.. 2



ఎల్లుండి నుంచే ... 'చేప ప్రసాదం' పంపిణీ.. 2




ఆర్థిక వృద్ధిపై ప్రధాని మోదీ కీలక సమీక్ష 2



గొడవపడి గొలుసు లాకెళ్లిన పాత సామాన్ల వ్యాపారి అరెస్ట్... 12 గ్రాముల బంగారం స్వాధీనం 2

# ఇచ్చిన ముచ్చట ఈసడంత.. పబ్లిసిటీ కొండంత..!




- 50 కిలోల బియ్యం బస్తాకు ఫోటోకు పోజులా..?
- పేదోళ్ల ఆత్మాభిమానంతోని రాజకీయ బిల్డప్పులా..
- ఇంత...అవసరమా లీడరన్నలారా..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 6:** అంబర్‌పేటలో ఓ లీడర్ ఉన్నాడు. జరంత సాయం కోసమని ఎవరైనా ఇంటికొస్తే చాలు.. తానేదో మొత్తం పెళ్లి ఖర్చంతా నెత్తినేసుకున్నట్టు, లగ్గం భోజనాల కాంట్రాక్ట్ అంతా తానే చూసుకున్నట్టు కలరింగ్ ఇయ్యడంలో మనోడు పిహెచ్‌డీ చేసిండు. ఇప్పుడు గీ ముచ్చట ఎందుకంటే అంబర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సారు సిటీల లేకపోయినా.. ఫోన్లనే 'ఆర్డర్' వేసి బాపు నగర్‌కు చెందిన ఓ పేదింటి ఆడబిడ్డ లగ్గానికి 50 కిలోల బియ్యం బస్తా పంపిండట. ఇక్కడి దాకా మంచిగనే ఉంది.. సాయం చేసింద్రు, మెచ్చుకోవచ్చు. కానీ.. ఆ వెనక నడిచిన కథ ఏందంటే..!

### బియ్యం బస్తా ఒక్కటి.. బిల్డప్ ఇచ్చేటోళ్లు అరడజను!

అరే భాయ్.. ఇచ్చింది రెండు వేల రూపాయల విలువ చేసే బియ్యం బస్తా. దానికి మళ్లీ లీడర్ తమ్ముడు రజినీకాంత్ గౌడ్, ఇక అనుచరులు.. మహేష్ ముదిరాజ్, మోసిన్, అజార్, సంతోష్ చారి.. అబ్బో! పెద్ద లబ్బర్ దండు అంతా పోయి, ఆ పేదింటి ఆడబిడ్డను, వాళ్ల తల్లిదండ్రులను నిలబెట్టి.. 'ఇగో మేము బియ్యం ఇస్తున్నాం.. అందరూ కెమెరా వైపు చూడాలె' అన్నట్టు ఫోటోలకు పోజులిచ్చింద్రు.

లక్షల రూపాయల కట్న కానుకలు ఇస్తేనే జనాలు ఫోటోలు దిగనీకె ముఖాలు దాచుకుంటున్నారు. గింతంత బియ్యం బస్తా ఇచ్చి, ఆ నిరుపేద కుటుంబం ఆత్మాభిమానాన్ని నడిరోడ్డు మీద పెట్టడం ఎంతవరకు సమంజసం లీడర్ గారూ?

### పెళ్లి కొడుకు వాళ్లు చూస్తే ఏమనుకోవాలి?

పాపం.. ఆ పేదోళ్లకు మాత్రం ఆత్మాభిమానం, పరువు ఉండదా? రేపు లగ్గం చేసుకోబోయే పెళ్లి కొడుకు ఇంటోళ్లు, వాళ్ల చుట్టాలు గీ ఫోటోలు చూస్తే.. "అరే! వీళ్లు పెళ్లి బువ్వ కోసం లీడర్ల చుట్టూ తిరిగి బియ్యం తెచ్చుకున్నారా?" అని నవ్వుకోరా? రాజకీయ ప్రచారం కోసం, మీ ఫేస్ బుక్, వాట్సాప్ స్టేటస్‌ల కోసం ఒకరి పరువును బజారు పడేస్తారా?.. చేసే సాయం ఏదో గుప్తంగా, ఇచ్చినోళ్లకు తీసుకున్నోళ్లకు తెల్వేలా చేస్తే దానికి ఒక విలువ ఉంటుంది. కానీ, ఇలా దిగజారుడు ప్రచారాలు చేస్తే జనాలు గమనిస్తే ఉంటారు.. రేపు ఓట్ల టైంల బుద్ధి చెప్తరు. ఇగో.. గీ ముచ్చట ఒక్క విజయ్ కుమార్ గౌడ్ సారు గురించే కాదు. గల్లీల తిరిగే ప్రతి ఒక్క చిన్న, పెద్ద లీడర్లకు వర్తిస్తది. ఒకరికి సాయం చేసేటప్పుడు మీ ఫోన్ కెమెరాలు జర జేబుల పెట్టుకోండి. మీ పబ్లిసిటీ పిచ్చి కోసం పేదోళ్ల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకండి. ఇచ్చింది ఈసడంత.. ప్రచారం కొండంత అన్నట్టు కాకుండా.. సాయం చేయాలనే నిజాయితీ ఉంటే చెయ్యండి, లేదంటే సైలెంట్‌గా ఉండండి. అంతే కానీ, ఇలాంటి గిమ్మిక్కులు చేస్తే మాత్రం జనాలు అసహ్యించుకోవడం ఖాయం..!




### తన భూమిపై కక్ష కడతారా...

## పవన్ కల్యాణ్ భూమిని విడిచి పెడతారా..

### హైడ్రా కమీషనర్‌పై బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూన్ 6:**

హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ వ్యవహారశైలిపై అంబర్ పేట నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనకు చెందిన ఖుష్కీ (పొడి) భూమిలో హైడ్రా అధికారులు అక్రమంగా ప్రవేశించి, బతుకమ్మకుంట పేరుతో కృత్రిమ చెరువును సృష్టించారని ఆరోపించారు. ఇక మరోవైపు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన శికం భూమి విషయంలో మాత్రం మినహాయింపులు ఇచ్చారని ఆయన విమర్శించారు. ఈ విషయంలో వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు. తన భూమి వ్యవహారంలో సుప్రీంకోర్టు ధిక్కరణ అంశం ఉన్నప్పటికీ, కమిషనర్ రంగనాథ్ న్యాయస్థాన ఆదేశాలను పట్టించుకోవడం లేదని శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకర్ రెడ్డి ఆరోపించారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో తనను నేరస్థుడిగా చిత్రీకరించడం అధికార దుర్వినియోగమేనని అన్నారు. కేంద్ర హోంశాఖకు చెందిన ప్రజా ఫిర్యాదుల వేదిక (సిపిగ్రామ్స్) ద్వారా చేసిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ తేలికగా తీసుకోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యవస్థల పట్ల గౌరవం చూపాల్సిన ఆల్ ఇండియా సర్వీస్ అధికారిగా రంగనాథ్ వ్యవహారం సరికాదని విమర్శించారు.

హైడ్రా కమిషనర్‌పై తాను చేసిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు.



జీహెచ్ఎంసి జూనియర్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న చింతల శ్రీనివాస్ ముదిరాజ్, జగన్ తదితరులు..

## వీధిలైట్లు వెలగడం లేదు..

### జోనల్ కమిషనర్‌కు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ వినతి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 6:** అంబర్‌పేట నియోజకవర్గం 8 డివిజన్లో పరిధిలో స్ట్రీట్ లైట్స్, హైమాక్స్ లైట్లు వెలగడం లేదని బీజేపీ సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.

ఈ మేరకు శనివారం జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారును శ్రీనివాస్ ముదిరాజ్, జగన్ యాదవులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వీధి లైట్ వెలగని కారణంగా రాత్రి సమయంలో రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులు, వృద్ధులు, చిన్నపిల్లలు ప్రమాదాలకు గురవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జిహెచ్ఎంసి స్పందించి యుద్ధ ప్రాతిపదికన స్ట్రీట్, హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. స్ట్రీట్ లైట్లు లేని కారణంగా కాలనీలో బస్తీల్లో అసాంఘిక కార్యకలాపాలతో పాటు దొంగతనాలు జరుగుతున్నాయని వాపోయారు. ప్రజల శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా స్ట్రీట్ లైట్లు కీలకపాత్ర పోషిస్తున్నాయని, నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది డివిజన్లో లైటులను ఏర్పాటు చేయాలన్నారు.

# పెంచిన భూమి విలువను వెంటనే తగ్గించాలి

### ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మల్లేష్ యాదవ్ డిమాండ్...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 6:** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను తక్షణమే తగ్గించి, సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవాలని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉంగరాల మల్లేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంబర్ పేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రియల్ ఎస్టేట్ రంగంలో స్తంభించి



రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉంగరాల మల్లేష్ యాదవ్ తదితరులు..

పోయిందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా వ్యాపారం అంతంతమాత్రంగా సాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ వ్యాల్యూ ను 90 నుంచి 100 పెంచడం సరికాదని 20 నుండి 30 శాతం పెంచితే రియల్ ఎస్టేట్ వ్యాపారం సజావుగా సాగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులతో నిర్మించిన ఇండ్ల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రొవిజన్‌లో ఉన్నాయని రిజిస్ట్రేషన్లు జరగకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రొబుషన్ ఉన్న సర్వే నంబర్లు తెలుపుతూ, సర్వే నంబర్లు ప్లాట్ నెంబర్లు భూమి ఎన్ని గజాలు ఉందో తెలపడం ద్వారా, ఆ సర్వే నెంబర్ ఉన్న ప్లాట్లు తప్ప వేరేవి అయినా రిజిస్ట్రేషన్ అవుతాయని అన్నారు, ఇల్లు, ప్లాట్లు అమ్మిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయలేని దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా..2లో




జై వంజరి సంఘం — జై జై వంజరి సంఘం

తెలంగాణ వంజరి సంఘం

వంజరి కులఆత్మగౌరవ భవన సముదాయము ప్రాంభోత్సవ ఆహ్వానం

వంజరి కులఆత్మగౌరవ భవన సముదాయము, "వంజరి భవన్" ఉప్పల్ భగాయత్, తేది :07-06-2026 ఆదివారం రోజున ఉదయం 10.11 నిల కు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడును కులస్థులందరికి ఇదే మా ఆహ్వానం.

వంజరి కులసోదర సోదరీమణులకు నమస్కారములు మీతో మనవి చేయునది ఏమనగా మన చిరకాలస్వప్నం కులస్థులకు "కల్యాణ మండపము " సదుపాయము ఉప్పల్ బాగాత్ లో ప్రభుత్వం కేటాయించిన ఒక ఎకరా స్థలములో తెలంగాణ వంజరి సంఘం నిధులచే సంఘం ఆధ్వర్యములో ప్రస్తుత కార్యవర్గం ఇచ్చిన హామిని నెరవేర్చి మీ అందరి సహకారాముతో ఒక అద్భుతమైన కళ్యాణ మండపం అందుబాటులోకి తెచ్చినందుకు సంతోషిస్తున్నాము.

మన ప్రియతమ నాయకులు శ్రీ కాలేరు వెంకటేష్ (అంబర్ పేట్ శాసనసభ్యులు) గారు మన వంజరి కులస్థులపరిస్థితులను మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ గారికి అన్ని వెనుక బడిన కులాలకు ఆత్మగౌరవ భవనాలనిర్మానానికి స్థలాలు కేటాయించిన విధంగానే మన వంజరి కులానికి స్థలం కేటాయించాలని వారికి ప్రత్యేకంగా విన్నవించి ఉప్పల్ బాగాయత్ లో ఒక ఎకరా స్థలం ప్రభుత్వ ద్వారా కేటాయింప జేసినారు వారికి కె.సి.ఆర్. గారికి మరియు బి సి సంక్షేమ శాఖ వారికి మన కులం ఎల్లవేళలా ఋణపడి ఉంటుంది.

ఉప్పల్ బాగాయత్ లో వెనుకబడిన 33 కులాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించినది ఇందులో మొట్ట మొదట ఆత్మగౌరవ భవనమును మన వంజరి కులా నిదే కేటాయించిన ఒక ఎకరాలు స్థలములో సుమారు 9 కోట్ల వ్యయాముతో నిర్మాణము చేయటం జరిగినది ప్రస్తుత కార్యవర్గము ఎన్ని సమస్యలు వచ్చిన అన్నిటిని అధికమించి అహర్నిశములు శ్రమించి ఆత్మగౌరవ భవనము నిర్మించటం జరిగినది కులస్థులు దాతలు విరాలాలు అందించి ఎల్లవేళలా మా వెన్నంటి ఉండి మమ్మల్ని ప్రోత్సహించినందులకు ప్రత్యేక ధన్యవాదములు అదే విధంగా వేములవాడలో స్థలం కొనుగోలు చేయడం జరిగినది, శ్రీశైలం కూడా స్థలంసేకరణకు శ్రీశైలం దేవస్థానం కమిటీకి 50 లక్షలు డి డి రూపములో చెల్లించడం జరిగినది మా కార్యవర్గం ఇచ్చిన హామీలన్నింటిని ప్రతి సంక్షేమ కార్యక్రమము యాదావిధిగా నిర్వహిస్తూ నెరవేర్చటం జరిగినందుకు సంతోషిస్తున్నాము ముఖ్యంగా భవన నిర్మాణ కమిటీ శ్రీ కాలేరు నరేందర్ గారు, శ్రీ కంధారి వెంకటేశం గారు, శ్రీ కాలేరు అమరేందర్ గారు, చైర్మెన్ శ్రీ ఆముద విజయ్ కుమార్ బాబా గారి ఆధ్వర్యములో కీ॥ శే॥ శ్రీ సాల్వేరు ముతయ్య గారు, కీ॥ శే॥ శ్రీ సాల్వేరు మల్లేశం గారు, శ్రీ కాలేరు సురేందరు గారు, శ్రీ కాలేరు రామోజీ గారు, శ్రీ బానుక ఆంజనేయులుగారు, శ్రీ సాల్వేరు అర్జున్ గారు, శ్రీ పాంద్రా సత్యం గారు, శ్రీ సాల్వేరు చిత్తం రావు గారు, శ్రీ లవంగు పెంటాజీ గారు, శ్రీ కరిపే ప్రవీణ్ గారు, శ్రీ పొత్నకు రాఘవేందర్ గారు, శ్రీ క్యాదరి నర్సింగ్ రావు గారు, శ్రీ పటేరి రాజు గారు, శ్రీ వంజరి నాగరాజు గారు, ఇంజనీర్ బృందం శ్రీ మైసరి మానికి ప్రభు గారు, శ్రీ సతీష్ బండారి గారు, శ్రీ మైసరి రాహుల్ గారు, శ్రీ పవన్ గౌడ్ గారు, శ్రీ దుప్తలరోహిత్ గార్లు ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతతో నిర్మాణం పూర్తచేసినందుకు వారికీ మరియు ఇంకమ్ టాక్స్ డిపార్ట్మెంట్, ఆడిటర్ శ్రీ బి. నర్సింగ్ రావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం కూడా రోడ్లు, డ్రైనేజి, మంచినీటి వసతులు కల్పిస్తున్నందులకు వారికి కూడా ధన్యవాదాలు. కళ్యాణమండము ప్రారంభం అయినా వెంటనే కార్యవర్గ ఎన్నికలు నిర్వహించడం జరుగును, కులస్థులు జీవితకాల సభ్యత్వం నమోదు చేసుకోగలరు, కులస్థులందరు సహకరించి మీకు తెలిసిన ప్రతి గ్రామానికి తెలియజేయగలరు కొత్త కార్యవర్గ ఏర్పడిన వెంటనే వేములవాడ, శ్రీశైలం,ఏడుపాయల, బాసరా, పుణ్యక్షేత్రాలలో కూడా మన వసతి గృహాలు నిర్మించడం జరుగుతుంది ఇదేవిధంగా మమ్మల్ని ఆశీర్వదించి మాకు అన్నివిధాలుగా సహకరించి కులస్థులందరికి మరియు దాతలకు ధన్యవాదములు.

కుల ఐక్యతే మన లక్ష్యం

గమనిక : మధ్యహ్నాము 1.30గంలకు బోజనాలఅనంతరము మహిలా సదస్సు కార్యక్రమము నిర్వహించబడును మరియు నూతనంగా ఎన్నికయిన మున్సిపల్ చైర్మెన్లు, కౌన్సిలర్లు, సర్పంచు లకు సన్మాణం కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని మామనవి

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# అన్నామలై కొత్త ఉద్యమం... 24 గంటల్లో 14 లక్షల మంది చేరిక!





**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై బీజేపీకి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. జూన్ 5న పార్టీ ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపిందే. వెంటనే ఆయన 'వియ్ ది లీడర్స్' పేరుతో నూతన రాజకీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రారంభించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే సుమారు 14 లక్షల మంది ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం గమనార్హం.గత కొంతకాలంగా పార్టీ రాష్ట్ర వ్యూహాల విషయంలో అధిష్ఠానంతో విభేదిస్తున్న అన్నామలై, చివరకు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు. తన రాజీనామా లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు పంపగా, ఆయన దానిని నిన్న ఆమోదించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్ల తనకు అమితమైన గౌరవం ఉందని, అయితే పార్టీని మరింత ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నామలై తన లేఖలో పేర్కొన్నారు. 'సింగం'గా గుర్తింపు పొందిన ఆయన, 2020లో సివిల్ సర్వీసెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. రాజకీయల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే, 37 ఏళ్ల వయసులో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రికార్డు సృష్టించారు.



## పెంచిన భూమి విలువను వెంటనే తగ్గించాలి

మొదటిపేజీ తరువాయి..

దీంతో బిల్డర్లు తీవ్రమైన అయోమయ పరిస్థితిలో చిక్కుకుపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రేట్లు తగ్గించడంతో పాటు, ప్రొవిజన్ సమస్యలను పరిష్కరిస్తే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుందని, వేలాది మంది నిర్మాణ కార్మికులకు ఉపాధి భద్రత కలుగుతుందని మల్లేష్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.





## ఆర్థిక వృద్ధిపై ప్రధాని మోదీ కీలక సమీక్ష

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక వృద్ధిపై కీలక సమీక్ష నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక, రాజకీయ అనిశ్చితి (గ్లోబల్ టర్మోయిల్) మధ్య భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా శనివారం ఆయన ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యులతో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేశ ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన వివిధ వ్యూహాలు, చర్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. భారతదేశంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం నిర్వహణను మరింత సులభతరం చేయడం కోసం తీసుకురావాల్సిన పలు సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చలు జరిగాయి.

## గొడవపడి గొలుసు లాకెళ్లిన పాత సామాన్ల వ్యాపారి అరెస్ట్...

# 12 గ్రాముల బంగారం స్వాధీనం

### మరో ఘటనలో చైన్ స్నాచింగ్ నిందితుడి అరెస్ట్.. 20 గ్రాముల బంగారం స్వాధీనం

### వివరాలు వెల్లడించిన అంబర్‌పేట పోలీసులు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 6:**

మైకు శబ్దం తగ్గించమన్నందుకు కారు యజమానితో గొడవపడి, ఆయన మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లిన పాత సామాన్ల వ్యాపారిని అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఘటనలో చైన్ స్నాచింగ్ నిందితుడి అరెస్ట్ చేసి 20 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

ఇయ్యాల అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో... అంబర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ టి. కిరణ్ కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హఫీజుద్దీన్ తదితరులతో కలిసి ఓయూ డివిజన్ ఐసీపీ జి.జగన్ కేసులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నిందితుడు చంపాపేట్ కు చెందిన స్క్రాప్ బిజినెస్ చేసే కొవ్వకుల మహేష్ (25) గా పోలీసులు పేర్కొన్నారు. అతని నుంచి 12 గ్రాముల బరువున్న బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 3వ తేదీ ఉదయం అంబర్‌పేట్ జైస్వాల్ గార్డెన్ నివాసి లక్ష్మీకాంత్ మహీంద్రకర్ (49) తన ఇంటి ముందు కారు శుభ్రం చేస్తూ ఫోన్ మాట్లాడుతున్నారు. ఆ సమయంలో నిందితుడు కొవ్వకుల మహేష్ తన పాత సామాన్లు సేకరించే ఆటో (పియాజియో గూడ్స్ వాహనంలో మైకు ద్వారా పెద్ద శబ్దంతో వీధి ప్రకటనలు చేస్తూ ఆటోలో వచ్చాడు. శబ్దం ఎక్కువగా ఉండటంతో తగ్గించమని లక్ష్మీకాంత్ కోరగా, ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నిందితుడు మహేష్ ఒక్కసారిగా లక్ష్మీకాంత్ మెడలోని 12 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని, తన ఆటోతో అక్కడి నుండి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి ఆచూకీ కనిపెట్టి, 'అలికేఫ్' వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో అతని వద్ద నుంచి దొంగిలించిన బంగారు గొలుసును రికవరీ చేశారు.




#### మరో ఘటనలో

అంబర్‌పేట మహిళ మెడలో నుంచి గొలుసు లాకెళ్లిన కేసును పోలీసులు నాలుగు రోజుల్లోనే ఛేదించారు. సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, అంబర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా శనివారం శివం రోడ్డు వద్ద నిందితుడైన డెలివరీ బాయ్ ముత్యంపొయిన చందు ఆదిత్య (31) ను అరెస్ట్ చేశారు. అతని నుంచి 20 గ్రాముల కరిగించిన బంగారం, నేరానికి ఉపయోగించిన సుజుకి యాక్సెస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ నెల 2న డీడీ కాలనీలోని ఒక అపార్ట్‌మెంట్ పార్కింగ్‌లో శ్రీమతి రత్నమాల అనే మహిళ మెడ నుంచి నిందితుడు గొలుసు దొంగిలించాడు. సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఇతనిపై ముషీరాబాద్, బాలానగర్ పోలీస్ స్టేషన్లలో కూడా కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డిసిపి శ్రీమతి రక్షిత మూర్తి ఐపీఎస్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది. ఒంటరిగా వెళ్లేటప్పుడు మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు ఉంటే '100' కి కాల్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# మహిళల కోసం 'స్త్రీ రైడ్'..

## ఇక డ్రైవర్ కూడా మహిళే..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:**

మహిళల భద్రత, వారి స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగానికి చెందిన 'విమెన్ సేఫ్టీ వింగ్' ఒక సరికొత్త వినూత్న ప్రాజెక్టును అందుబాటులోకి తెచ్చింది. 'స్త్రీ రైడ్'పేరుతో రూపొందించిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ డీజీపీ కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు. ర్యాపిడో తరహాలోనే మహిళల కోసం మహిళా డ్రైవర్లనే అందుబాటులోకి తెస్తూ 'మోవో ఫ్లీట్ యాప్'ద్వారా ఈ సేవలను ప్రారంభించారు. దీనివల్ల ఇకపై యువతులు, మహిళలు ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా ప్రయాణించే వెసులుబాటు కలగనుంది.మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు, వారు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా (స్వయం ఆధారిత జీవనం) ఈ సురక్షిత రవాణా సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా తొలి విడతలో 55 మంది మహిళలను 'స్త్రీ రైడర్లు'గా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ 55 మందికి అంబర్‌పేట్ పోలీస్ లైన్స్‌లో విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో టూ వీలర్, త్రీ వీలర్ , ఫోర్ వీలర్ వాహనాలను నడపడంలో ప్రత్యేక డ్రైవింగ్ నైపుణ్యాల శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా రైడర్లకు ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సులను సైతం అందజేశారు.

# ఎల్లుండి నుంచే... 'చేప ప్రసాదం' పంపిణీ..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:**

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మృగశిర కార్తె సందర్భంగా ఆస్తమా వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేసే ప్రసిద్ధ 'చేప ప్రసాదం' కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 8వ తేదీన ప్రారంభం కానున్న ఈ పంపిణీ మహోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర రవాణా, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వాకిటి శ్రీహరి కలిసి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యూలైన్లు, మౌలిక వసతులు, భద్రతా చర్యలపై అధికారులకు వారు పలు కీలక సూచనలు చేశారు. సాధారణంగా ప్రతి ఏటా మృగశిర కార్తె ఉదయం పూట ప్రవేశిస్తుందని, అయితే ఈసారి జూన్ 8వ తేదీ రాత్రి మృగశిర కార్తె వస్తుండటంతో పంపిణీ సమయాల్లో మార్పులు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈనెల 8వ తేదీ రాత్రి 9 గంటలకే చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమవుతుందని, రాత్రి వేళల్లో వస్తున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. మరుసటి రోజు అంటే జూన్ 9వ తేదీ రాత్రి వరకు ఈ పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వందల



సంవత్సరాలుగా ఈ చేప ప్రసాదంపై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అందుకే ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో వసతి, ఆహార సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# నన్ను మభ్యపెట్టడం అంత ఈజీ కాదు..

### సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 6:** ద తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాజాగా ఇయ్యాల ఆయన మీడియాతో మాట్లాడారు.

తాను కేసీఆర్ మీడియా పీపుల్స్‌ను కూడా మీడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు. తాను కొద్ది మంది జర్నలిస్ట్‌లతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు. పేదలు చెరువు పరిసరాలు ఆక్రమించుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను అక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు దైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు.

## సమాజం ఎదుగుదల లక్ష్యంగా వంజరి కులస్తులు ఐక్యంగా ముందుకు సాగాలి

### ఎదుగని వెంకటేశం వంజరి పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 6:** తెలంగాణ రాష్ట్రంలోని వంజరి కులస్తుల హక్కుల సాధన, సామాజిక, ఆర్థిక, విద్యా ఎదుగుదల ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎదుగని వెంకటేశం వంజరి (కామారెడ్డి) ఉన్నారు. ఆదివారం ఉదయం ఉప్పల్ భగాయత్‌లో తలపెట్టిన "వంజరి ఆత్మగౌరవ భవనం" ప్రారంభోత్సవానికి వివిధ ప్రాంతాల నుండి వస్తున్న కుల బంధువులందరూ సమాజ భవిష్యత్తుపై ఆలోచనలు చేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వంజరి సమాజం ముందున్న ముఖ్యమైన డిమాండ్లు, భవిష్యత్ కార్యాచరణను ఆయన వివరించారు. అన్ని ప్రాంతీయ సంఘాలను రాష్ట్ర వంజరి సంఘాలతో అనుసంధానం చేయాలని. ఎటువంటి లోపాలు లేకుండా, మేధావులతో కూడిన ఒక స్పష్టమైన 'ట్రస్ట్'ను ఏర్పాటు చేసి నమ్మకంగా నడపాలని ఆయన సూచించారు.వంజరి కులానికి, సమాజానికి సేవలందించిన పూర్వీకులకు ఆర్థికంగా సహాయం చేసిన దాతలను ఎప్పటికీ మరువకుండా గౌరవించాలని కోరారు. రేపు ఉప్పల్ భగాయత్‌లో జరిగే ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవ సభకు కుల బంధువులందరూ భారీగా తరలివచ్చి, సమస్యలపై చర్చించి సమాజ ప్రగతికి బాటలు వేయాలని వెంకటేశం ఆకాంక్షించారు.



## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు: హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 6:** పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు.



# రేవంత్.. పోటీకొస్తవా..

### నువ్వో నేనో తేల్చుకుందాం: ఎంపీ రఘునందన్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:**

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అనే బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నారనే విషయం మరిచిపోవద్దని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సీఎం స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి గౌరవప్రదంగా మాట్లాడితే మీకు మాకు గౌరవంగా ఉంటుందన్నారు. అలా కాదని ఎవరు ఎక్కువగా బూతులు మాట్లాడుతారో పోటీ పెట్టుకుందామంటే మేము కూడా రెడీగా ఉన్నామన్నారు. మేము కూడా జై తెలంగాణ అని అన్నవాళ్లమే ఈట్ క జవాబ్ పత్తర్ సే దేంగే అన్నవాళ్లమేనన్నారు. మీరు ఒకటి అంటే మేము నాలుగు అనే స్థానంలో ఉన్నామని కానీ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాం కాబట్టి గౌరవ ప్రదంగా మాట్లాడుదామన్నారు. చేతనైతే గణాంకాల మీద



చర్చించడానకి ఏ చౌరస్తాకు వస్తారో చెప్పండి మేమూ వస్తామన్నారు. 2014-15 లో వడ్లకు రూ.1300 ఉన్న ఎంఎస్పీ ఇప్పుడు రూ.2300 అయిందని తాము రైతుల కోసం పని చేస్తున్నామని చెప్పడానికి ఇది చాలన్నారు. ఇవాళ వరంగల్ జిల్లాలో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

# మిత్రదేశంపైనే గూఢచర్యం..

### ఇజ్రాయెల్‌పై అమెరికాకు అనుమానాలు?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:**

అమెరికా రక్షణ శాఖ నిఘా సంస్థ (డీఐఏ) ఇటీవల అంతర్గతంగా ఒక హెచ్చరిక నోటీసును జారీ చేసింది. ఇజ్రాయెల్ తమ దేశ ఉన్నతాధికారులపై నిఘా వేసిందన్నది దాని సారాంశం. పశ్చిమాసియా వివాదాలపై అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం తీసుకునే అంతర్గత నిర్ణయాలను దొంగిలించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని పెంటగాన్ అనుమానిస్తోంది. ఎన్‌బీసీ న్యూస్ ఈ షాకింగ్ నిజాలను బయటపెట్టింది.

ఈ తాజా నివేదిక నేపథ్యంలో ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లే యూఎస్ అధికారులకు నిబంధనలను కఠినతరం చేశారు. ఉన్నత స్థాయి చర్చల కోసం వెళ్లేవాళ్లు సాధారణ ఫోన్లకు బదులుగా 'బర్నర్ ఫోన్లు', తాత్కాలిక కంప్యూటర్లను మాత్రమే వాడనున్నారు. హోటల్ గదుల్లో ఎలాంటి సున్నితమైన విషయాలను మాట్లాడొద్దని సూచించారు. ఇజ్రాయెల్ నిఘా సంస్థలు సమాచారాన్ని సేకరించడంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తాయని ఇప్పటికే పేరుంది. అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఇరాన్ యుద్ధంపై వస్తున్న విభేదాలే ఈ తాజా వివాదానికి కారణం. ఇటీవల ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ తర్వాత ట్రంప్



దౌత్యపరమైన చర్చలు జరుపుతున్నారు. కానీ ఇరాన్‌పై మళ్లీ సైనిక దాడులు చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పట్టుబడుతున్నారు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన ఓ ఫోన్ సంభాషణలో ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, నెతన్యాహును పిచ్చివాడు అని సంబోధించారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## బాక్సాఫీస్ వద్ద పెద్ది దూకుడు.. రెండు రోజుల్లో కలెక్షన్స్ ఎంతంటే?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో తెరకెక్కిన చిత్రం పెద్ది. జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ చిత్రం. బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో వసూళ్ల వర్షం కురిపిస్తోంది. రెండు రోజుల్లో ఈ చిత్రం 181.8 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించినట్లు ఓ పోస్టర్ ద్వారా చిత్ర బృందం తెలియజేసింది.తొలి రోజు ఈ చిత్రం 135.36 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే.

ఇక నేడు శనివారం, రేపు ఆదివారం కావడంతో ఈ చిత్ర వసూళ్లు భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సినీ విశ్లేషకులు చెబుతున్నారు. రామ్‌చరణ్ నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. గ్రామీణ నేపథ్యం, క్రీడల అంశాలు, ఎమోషనల్ కంటెంట్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు.





## చీరలో గ్లామర్ షో..

### నడుము అందాలతో ఫిదా చేస్తున్న ప్రియా హెగ్డే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:** బుల్లితెర ప్రేక్షకులకు ప్రియా హెగ్డే గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తెలుగు, కన్నడ భాషల్లో పలు సినిమాలు, సీరియల్స్‌లో నటించిన ఈ బ్యూటీ తెలుగులో ప్రసారమైన 'కేరాఫ్ అనసూయ' సీరియల్‌తో మంచి గుర్తింపును సంపాదించుకుంది .నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రియా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ అభిమానులతో తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ, స్టైలిష్ ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటోంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని గ్లామరస్ ఫోటోలను షేర్ చేసింది. గోల్డ్ కలర్ బార్డర్‌తో ఉన్న రెడ్ సారీ ధరించిన ప్రియా, దానికి మ్యాచ్ అయ్యే స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో స్టన్నింగ్ లుక్‌లో కనిపించింది.చీర పవిటను కాస్త పక్కకు జరిపి, నడుము అందాలు హైలైట్ అయ్యేలా స్టైలిష్ యాంగిల్స్ లో కెమెరాకు ఫోజులు ఇచ్చింది.

## ఇక నుంచి అయినా దర్శకనిర్మాతలు స్పృహతో వ్యవహరించండి

**- అనసూయ పోస్ట్**

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:**

టాలీవుడ్ నటి అనసూయ వరుస సినిమాలతో బిజీగా ఉండటమే కాకుండా సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ పలు పోస్టులు చేస్తున్నారు. తాజాగా.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుత ట్రెండ్‌కు అద్దం పట్టేలా ఉన్న ఆమె పోస్ట్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. సమాజంలో జరిగే ప్రతి తప్పుకు సినిమాలను బాధ్యులను చేయడం సరికాదంటూ ఆమె తన అభిప్రాయాలను చాలా స్పష్టంగా పంచుకున్నారు. సినిమాల్లో చూపించే కథలు పూర్తిగా కల్పితమని, వాటిని కేవలం వినోద సాధనంగా మాత్రమే చూడాలని అనసూయ పేర్కొన్నారు.

ఏది సరైనది, ఏది తప్పు అని నిర్ణయించుకునే విచక్షణ ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆమె సూచించారు. ప్రేక్షకులు సినిమాలను కథలుగానే స్వీకరించాలని, వ్యక్తిగత నిర్ణయాలకు, ప్రవర్తనకు ఆయా వ్యక్తులే బాధ్యులని స్పష్టం చేశారు. పిల్లల పెంపకం సినిమాల ద్వారా జరుగుతుందని తాను నమ్మను అంటూ ఆమె ఘాటుగా స్పందించారు.





## స్వర్గానికి దారి చూపిస్తానంటున్న..దివి

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:** బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. స్వర్గానికి దారి చూపిస్తా ఒచ్చేయ్యి అంటూ ఈ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## అందమే అసూయ పడేలా..

### నందితా శ్వేత క్యూట్ ఫోటోలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:** నటి నందిత శ్వేత సోషల్ లేటెస్టుగా పోస్టు చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఎల్లో కలర్‌లో డ్రెస్‌లో ఆమె అందానికే అసూయ పుట్టేలా ఉందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.





## ఓర్నీ, మస్త్ ఖతర్నాక్ పోరడివేరోయ్..

### బుడ్డదాని బుగ్గ గిల్లబోయాడు.. ఇంతలో..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** సోషల్ మీడియాలో ప్రతిరోజూ ఎన్నో వీడియోలు ప్రత్యక్షమవుతుంటాయి. కానీ, కొన్ని మాత్రమే మనసును తాకి, పెదవులపై నవ్వులు పూయిస్తాయి. తాజాగా ఒక ఐదేళ్ల చిన్నారి హావభావాలతో కూడిన వీడియో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆ బుడ్డోడు ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ చూసి నెటిజన్లు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకుంటున్నారు. ఈ వైరల్ వీడియో విశేషాల్లోకి వెళితే.. ఒక స్కూటర్ పైన ఒక ఐదు లేదా ఆరేళ్ల బుడ్డోడు వెనుక వైపు తిరిగి దర్జాగా కూర్చుని ఉన్నాడు. సరిగ్గా అదే సమయంలో పక్కనే ఉన్న మరో స్కూటర్ పై గులాబీ రంగు దుస్తులు ధరించిన ఒక ముద్దులొలికే చిన్నారి అమాయకంగా నవ్వుతూ కూర్చుంది. ఆ అమ్మాయిని చూడగానే ఈ బుడ్డోడు చూపు తిప్పుకోలేకపోయాడు. తొలిచూపులోనే ఏదో తెలియని ఆకర్షణకు లోనైనట్లు ఆ పాప వైపు రెప్పవాల్చకుండా చూడటం మొదలుపెట్టాడు.ఆ చిన్నారిని ఎలాగైనా పలకరించాలనే ఆరాటంతో, మన బుడ్డోడు నెమ్మదిగా తన రెండు చేతులను ఆమె వైపు చాచాడు. ఇంకేముంది, ఒక అందమైన క్షణం ఆవిష్కృతమవుతుందని అంతా భావించే లోపే వెనుక నుంచి ఒక పెద్ద వాహనం గట్టిగా హారన్ కొట్టింది. ఆ అకస్మాత్తు శబ్దానికి మన చిచ్చరపిడుగు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. వెంటనే కోపంతో ఆ బుడ్డోడు ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్, చూపించిన అసహనం అంతా ఇంతా కాదు. ముఖమంతా మార్చేస్తూ ఎంతలా కోపగించుకున్నాడంటే, ఆ హావభావాలు చూస్తే ఎవరైనా సరే నవ్వకుండా ఉండలేరు.

### ఏటీఎం నుంచి 1300లు డ్రా చేస్తే..

## అకౌంట్‌లో రూ. 294 కోట్లు..

### రాత్రికి రాత్రే కుబేరుడైన ప్లంబర్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** ఖాతాలో వంద రూపాయలు ఉండటమే గగనమైన ఒక సామాన్య కార్మికుడి అకౌంట్‌లోకి అకస్మాత్తుగా వందల కోట్లు వచ్చి పడితే ఎలా ఉంటుంది? సరిగ్గా ఇలాంటి వింతే బిహార్‌కు చెందిన ఒక ప్లంబర్ జీవితంలో జరిగింది. అతని బ్యాంక్ ఖాతాలో ఒక్కసారిగా వందల కోట్లు జమకావడంతో సదరు వ్యక్తితో పాటు స్థానిక పోలీసులు, బ్యాంక్ అధికారులు సైతం షాక్‌కు గురయ్యారు.




బీహార్‌లోని గయా జిల్లా మస్త్‌పురా గ్రామానికి చెందిన వికాష్ కుమార్ అనే యువకుడు ప్లంబింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజంతా కష్టపడితేనే కానీ ఇల్లు గడవని పరిస్థితి అతనిది. బుధవారం ఒక కస్టమర్ పంపిన రూ. 1,300 నగదును విత్ డ్రా చేసుకున్న తర్వాత అతని ఖాతాలో కేవలం రూ. 113 మాత్రమే మిగిలాయి. అయితే, గురువారం ఉదయానికి అతని మొబైల్‌కు వచ్చిన ఒక మెసేజ్ వికాష్‌ను ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఉదయం చూసేసరికి అతని అకౌంట్ బ్యాలెన్స్ ఏకంగా రూ. 94 కోట్లకు చేరింది. ఆ వింత నుంచి తేరుకోకముందే, సాయంత్రానికి ఆ మొత్తం ఏకంగా రూ. 294 కోట్లకు పెరిగింది.

సాధారణంగా అంత డబ్బు కనిపిస్తే ఎవరైనా ఆనందపడతారు. కానీ, వికాష్ కుమార్ మాత్రం తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. ఇంత భారీ మొత్తంలో డబ్బు తన అకౌంట్‌లోకి ఎలా వచ్చిందో తెలియక కంగారుపడ్డాడు. ఆ సొమ్మును ముట్టుకునేందుకు కూడా ధైర్యం చేయలేదు. వెంటనే ఈ విషయాన్ని గ్రామంలోని స్థానిక నాయకులకు వివరించాడు. వారి సూచన మేరకు ఆలస్యం చేయకుండా బోధ్‌గయ పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీసి, తనకు ప్రాణసంకటంగా మారిన ఆ 'కోట్ల' వ్యవహారంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

## ఎట్టకేలకు చిక్కిన నేపాలీ గ్యాంగ్..

### వెలుగులోకి షాకింగ్ నిజాలు..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూన్ 6:** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ హల్చల్ చేసిన విషయం తెలిసిందే. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూరులో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ ఇంట్లో ఈ గ్యాంగ్ దోపిడీకి పాల్పడింది. తాజాగా ఈ దోపిడి కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో పరారీలో నేపాలీ గ్యాంగ్‌ను ఎట్టకేలకు పట్టుకున్నారు. గత నెల 12వ తేదీన రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ ఇంట్లో పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన మమత, రాజేశ్ అనే పనివాళ్లు తమ సహచరులతో కలిసి దోపిడీకి పాల్పడ్డారని దర్యాప్తులో తేలింది. ఇంట్లో పనికి చేరిన కేవలం 13 రోజులకే వారు ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. పక్కా ప్రణాళికతో దోపిడీకి దిగిన నిందితులు మురళీధర్ మోహన్‌కు మత్తుమందు ఇచ్చి, ఆయన భార్య విజయలక్ష్మిని బెదిరించి నగదు, విలువైన వస్తువులు దోచుకుని




పరారయ్యారు. అనంతరం నేపాల్‌కు పారిపోవడానికి ప్రయత్నించిన సమయంలో పోలీసులు వారి జాడను గుర్తించారు. ఈ దోపిడీకి రాజేశ్, మమతలతో పాటు సబీనా, చాంగ్, సామ్రాట్, బిశ్వాల్, కమల్, శంకర్ తదితరులు కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా గత నెల 16న సునిత, బిశ్వాల్, కమల్ బహదూర్, శంకర్‌లను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చేశారు. తాజాగా పరారీలో ఉన్న మరో నలుగురు ప్రధాన నిందితులను సైతం అదుపులోకి తీసుకున్న పోలీసులు, కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. దోపిడీకి సంబంధించిన ఆస్తుల స్వాధీనం, ముఠా కార్యకలాపాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## నాలుగు పదుల వయస్సొచ్చినా నా పెండ్లి చేయడం లేదు..

### పాపం.. ఇంటోళ్ల మీద పోలీసులకు కాంప్లెంట్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 6:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఓ విచిత్రమైన ఘటన వెలుగుచూసింది. తన వయసు 41 ఏళ్లు వచ్చినా కుటుంబ సభ్యులు పెళ్లి చేయడం లేదని, మీరే ఓ మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలని కోరుతూ ఓ మహిళ నేరుగా పోలీసులను ఆశ్రయించింది. తన సోదరుడు, వదిన ఉద్దేశపూర్వకంగానే తన పెళ్లిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించడంతో ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ప్రయాగ్‌రాజ్ జిల్లా సరాయ్ ఇనాయత్ పరిధిలోని మనాపూర్ గ్రామానికి చెందిన మాధురి పటేల్ అనే మహిళ పోలీసులకు ఈ మేరకు ఫిర్యాదు చేసింది. తన ఫిర్యాదులో కుటుంబ సభ్యులపై ఆమె పలు సంచలన ఆరోపణలు చేసింది. తనకు పెళ్లి చేసుకోవాలని ఉన్నా, పెళ్లి ఖర్చులు భరించడం ఇష్టం లేక తన అన్నయ్య, వదిన వచ్చిన సంబంధాలన్నింటినీ పదేపదే తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తన సోదరుడు కుటుంబ ఆస్తిని, భూమిని తన పేరు మీదకు మార్చుకున్నాడని, కానీ తన పెళ్లి బాధ్యతను మాత్రం గాలికొదిలేశాడని వాపోయింది. ఎలాంటి ఆర్థిక మద్దతు లేకుండా ఒంటరిగా ఉంటు న్నానని తెలిపింది.




చిన్నపిల్లలకు ట్యూషన్లు చెబుతూ, బ్యూటీ పార్లర్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నానని స్పష్టం చేసింది. తాను ఎక్కడ పనిచేసినా కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి, ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆరోపించింది. ఏప్రిల్ 27, 2026న తాను మరోసారి పెళ్లి ప్రస్తావన తీసుకురాగా, కుటుంబ సభ్యులు తన గదిలోకి చొరబడి భౌతికంగా దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొంది. చుట్టుపక్కల వారు సైతం 'ఇంకా పెళ్లెందుకు కాలేదు?' అని ప్రశ్నిస్తుండటంతో మానసిక క్షోభకు గురవుతున్నట్లు తెలిపింది. 'నాకు రక్షణ కల్పించండి.. నేనొక గౌరవప్రదమైన జీవితం గడిపేలా మంచి వ్యక్తిని చూసి మీరే వివాహం జరిపించండి' అని మాధురి పోలీసులను కోరింది.



## పెద్ది సినిమా నుంచి ఆ సీన్స్ తొలగింపు..

### క్షమాపణలు చెప్పిన డైరెక్టర్ బుచ్చిబాబు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 6:** డైరెక్టర్ బుచ్చిబాబు దర్శకత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ పాన్ ఇండియా ఫిల్మ్ పెద్ది. జూన్ 4న భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా రూ.136 కోట్లకు పైగా వసూళు రాబట్టింది. ఇందులో చరణ్ యాక్టింగ్, బుచ్చిబాబు డైరెక్షన్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అదిరిపోయిందని.. జగపతి బాబు, శివరాజ్ కుమార్ తమ పాత్రలలో ఒదిగిపోయారంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ సినిమాకు ఓవైపు పాజిటివ్ రెస్పాన్స్ వస్తున్నప్పటికీ మరోవైపు హీరోయిన్ క్యారెక్టర్ పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. ఇందులో జాన్వీ కపూర్ పోషించిన అచ్చియమ్మ పాత్ర కేవలం గ్లామర్ షోకు మాత్రమే పరిమితమైందని కామెంట్స్ వచ్చాయి. తాజాగా ఈ విమర్శలపై డైరెక్టర్ బుచ్చిబాబు సన హుందగా స్పందించారు."ఒక చిత్రనిర్మాతగా, సినిమా ప్రేక్షకులను అలరించాలి, ప్రేరేపించాలి, వారితో మమేకం కావాలని నేను నమ్ముతాను. అది ఎవరినీ అసౌకర్యానికి గురిచేయకూడదు లేదా అగౌరవపరచకూడదు. 'పెద్ది'లోని కొన్ని సన్నివేశాల తొలగించామని తెలిపారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396